# ఉపాధి హామీ పనులు డోడ్డీగూడ గ్రామంలో ప్రారంభం

**వాంకిడి జనవరి 20( ప్రజా జ్యోతి)**

వాంకిడి మండలం, డోడ్డీగూడ గ్రామంలో ఉపాధి హామీ ( ఎం జీ ఎన్ ఆర్ ఇ జి ఎస్ ) పనులు మంగళవారం రోజు న పునరుద్ధరించబడ్డాయి. గ్రామ సర్పంచ్ మాడవి నాగోరావు , ఉప సర్పంచ్ దుర్గం భీంరావ్ , పిల్డ్ అసిస్టెంట్ బాజీరావు షినియర్ మేటి మాడవి సోనేరావు,ఆత్రం అన్నారావు,ఆధ్వర్యంలో పనులు ప్రారంభించబడ్డాయి. గ్రామంలో ఆవశ్యకమైన పునరుద్ధరణ పనులు, ఇతర సామాజిక సౌకర్యాల కోసం ఉపాధి హామీ ద్వారా పనిచేయడం ప్రారంభమైంది. గ్రామవాసులు ఈ కార్యక్రమాన్ని గ్రసమస్థులు ఉపాధి హామీ కూలీలు దుర్గం దేవాజీ,కొడప సురేష్,కన్నుబాయి,ఆత్రం మెంగు,గంగుబాయి,వాడై బాజీరావు,కమలబాయి,గౌత్రే జంతా,ఆత్రం భీము,తదితరాలు పాల్గొన్నారు



ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 21-1-2026 | పేజీలు: 16


# గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**




నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 20 ,( ప్రజాజ్యోతి ). గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల వారిగా చేపట్టవలసిన పనులను అధికారులకు వివరించారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులచే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రముఖులను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించాలన్నారు. పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమం జరుగుతున్నంతసేపు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సభా వేదిక సమీపంలో అంబులెన్స్, అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులకు, అధికారులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఎరుగని పయనం..

**ప్రజాసేవలో మంత్రి జూపల్లి వినూత్న మార్కు!**

- 48 గంటలు.. 1000 కిలోమీటర్ల ‘మారథాన్‘ పర్యటన..!
- ఓకే రోజులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 4 జిల్లాల్లో సుడిగాలి పర్యటన
- అర్ధరాత్రి తర్వాత నిర్మల్ కలెక్టరేట్ (ఐడీఓసీ) రాష్ట్ర కార్యాలయంలో బస చేసిన మంత్రి జూపల్లి
- ఇవాళ ఉదయం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి
- అలుపెరగని అడుగు. అభివృద్ధికి నిలువుటద్దం!



8లో



# గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తాం: జిల్లా కలెక్టర్ కె. హరిత

కేరమేరి, జనవరి 20 ప్రజా జ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కొత్త కలెక్టర్ శ్రీమతి కె. హరిత, జిల్లా మొదటి మహిళా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. మంగళవారం కలెక్టర్ జిల్లా కెరమెరి మండలం జోడెన్ ఘాట్‌లోని కొమురం భీం సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జోడెన్ ఘాట్ మ్యూజియం సందర్శించి, మ్యూజియంలో పొందుపరిచిన అలంకరణలు, చిత్రపటాలు, గిరిజన సంస్కృతికి సంబంధించిన చరిత్రను పరిశీలించారు. ఆదివాసీ నాయకులు, అధికారులు మ్యూజియం లోని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల కోసం అధికారులు సమన్వయంతో పని చేస్తామని, జోడెన్ ఘాట్ గ్రామంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామానికి కలెక్టర్ విచ్చేసిన సందర్భంగా ఆదివాసీ ప్రాంతవాసులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఆదివాసీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తో టీఎన్జీవో ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తాను

- కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ , క్యాలెండర్ ఆవిష్కరణ



**మంచిర్యాల, 20, జనవరి ( ప్రజా జ్యోతి ):** ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తో టీఎన్జీవో ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తానని దతెలంగాణ గనులు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ, క్యాలెండర్ ను గనుల కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంచిర్యాలలో మంగళవారం ఆవిష్కరించారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి గనులు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మంత్రి తో ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తూ ఉద్యోగులకు రావలసిన పెండింగ్ డీఏలు, పిఆర్సి, బకాయిలను ఇప్పించాలని, అదే విధంగా మంచిర్యాల కార్పొరేషన్ అయిన సందర్భంగా ఉద్యోగులకు 17 శాతం హెచ్ఆర్ఏ ఇప్పించాలని కోరారు . ఈ సందర్భంగా మంత్రిని శాల్వతో టీఎన్జీవో నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తానని హామీ ఇచ్చారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా క్యాలెండర్, డైరీ చాలా బ్రహ్మాండంగా తయారు చేశారని ఇందులో పొందుపరిచిన ప్రతి అంశము ఉద్యోగులకు విధి నిర్వహణలో చాలా ఉపయోగకరంగా ఉంటుందని అదేవిధంగా మంచిర్యాల జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మంత్రి కీ మంచిర్యాల జిల్లా టీఎన్జీవో పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రాంకుమార్, తిరుపతి అంజయ్య, కేజియా రాణి, పద్మ లత,నరేందర్, శ్రీధర్ రాజు సంయుక్త కార్యదర్శిలు సునీత, ప్రభు, సురేందర్, రోశయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ కార్యదర్శి అజయ్ ప్రశాంత్ లక్షటిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్ బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్ చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్ కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ, రాజేందర్,కుమార్, మోసిన్, ప్రణవా నందు, సరిత తదితరులు పాల్గొన్నారు..

## వృక్షశాస్త్ర అధ్యాపకుని నియమించండి...

**గత సంవత్సరం నవంబర్ నుండి వృక్షశాస్త్ర అధ్యాపకుడు లేక జూనియర్ కళాశాల విద్యార్థుల అవస్థలు....**

**అధ్యాపకుని నియమించాలని వినతి పత్రం అందజేత...**



**చింతలమానేపల్లి:జనవరి 20,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత నవంబర్ నుండి నేటి వరకు బోటనీ అధ్యాపకుడు లేక 84 మంది విద్యార్థులు,వృక్షశాస్త్ర చదువుకు దూరమైపోయారు. వచ్చే నెల రెండవ తేదీన ప్రాక్టికల్స్ ఉండగా దానికోసం కావలసిన ప్రిపరేషన్ లేదు. రికార్డ్స్ కూడా పూర్తి చేయలేదు. దీంతో విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదని, ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సభన్ కుమార్ మండల్ కు, తహసిల్దార్ కార్యాలయంలో నాయక్ తహసిల్దార్,భీమ్లా నాయక్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్యం తో మృతి చెందిన హోం గార్డ్ రామ్ షా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి: ఎస్పీ

**భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన: ఎస్పీ చిత్తరంజన్**

**అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు అందజేత**



**ఆసిఫాబాద్, జనవరి 20 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం గుడిపేట గ్రామానికి చెందిన, ఏ.ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు హోంగార్డ్ గా విధులు నిర్వర్తించే కుడ్మేత రామ్ షా 39 సం. అనారోగ్యంతో మృతి చెందగా, ఆసిఫాబాద్ ఎస్పీ చిత్తరంజన్, రామ్ షా భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. 2007 లో పోలీస్ శాఖలో హోం గార్డ్ గా ఉద్యోగంలో చేరి, ఉన్నత సేవలు అందించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయం కింద రూపాయిలు 10,000 వారి కుటుంబ సభ్యులకు అందించి, ధైర్యంగా ఉండాలని ఎఎస్పీ భరోసనిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ హోం గార్డ్స్ విద్యాసాగర్, రెబ్బెన సీఐ సంజయ్,తిర్యాని ఎస్.ఐ వెంకటేష్, హోం గార్డ్స్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**జన్నారం,జనవరి20(ప్రజాజ్యోతి):** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున మండల కేంద్రంలోని మేదరి వాడలో ఉన్న శ్రీ మహాలక్ష్మీ దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా వేద పండితులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జక్కు భూమేష్ మాట్లాడుతూ వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం అంటే, అహింస, సామాజిక న్యాయం కోసం వాసవి కన్యకా పరమేశ్వరి అగ్నిలో ప్రవేశించి తన భౌతిక దేహాన్ని త్యజించి, భగవంతునిలో ఐక్యమైన రోజును ఆర్యవైశ్యులు, భక్తులు ఘనంగా జరుపుకుంటారని అన్నారు.ఆ అమ్మవారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, ఆర్యవైశ్య ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మల్యాల కిరణ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకుడు, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు సత్తయ్య,వుత్తూరి ప్రభాకర్, గౌరిశెట్టి నారాయణ, లచ్చన్న మహిళలు పాల్గొన్నారు

# గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

**ఆసిఫాబాద్,టౌన్ జనవరి 21ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో మంగళవారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ తో కలిసి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి యూత్ కాంగ్రెస్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, మండల, గ్రామ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమన్వయంతో పనిచేస్తూ పార్టీని బలపర్చాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడ్డ యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సేవలను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, ఎవరూ అధైర్యపడవద్దని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రవికాంత్ గౌడ్, మధుకర్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, వైస్ చైర్మన్ రవీందర్, డైరెక్టర్లు మారుతి, విశ్వనాథ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శివరామ్ నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కమలనాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్, ఎం.డి. నిజాం, బాలేష్, రవి నాయక్, శంకర్, ఆరిప్, వెంకటేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంకా ఎక్కువ కష్టపడి ఉన్నతి సాధించాలి

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్



**మంచిర్యాల, 20, జనవరి ( ప్రజా జ్యోతి ):** స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంకా ఎక్కువ కష్టపడి ఉన్నతి సాధించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ కోరారు .మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చీరలను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో డీఆర్ డీ వో అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, మున్సిపల్ అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల మహిళలు అభ్యున్నతి సాధించేలా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందన్నారు . చెన్నూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు .చెన్నూరు లో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఒక పెట్రోల్ బంక్ కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చెన్నూరు మున్సిపాలిటీలో ఇంకా ఎక్కువ సహాయక సంఘాలలో మహిళలు జాయిన్ అవ్వాలన్నారు .చెన్నూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు .

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం

రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**మంచిర్యాల, 20, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు .మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ శ్రీరాంపూర్ జోన్ 31 డివిజన్ లో మంగళవారం జరిగిన నూతన చేరికల కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ పార్టీలో చేరిన 200 మందికి పైగా వార్డు ప్రజలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని రఘునాథ్ పిలుపునిచ్చారు. మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యమని మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, సత్రం రమేష్, తిప్పని భీమయ్య, పొన్నవేని సదయ్య, చెల్ల విక్రమ్, సదానందం, బద్రి శ్రీకాంత్, పాల్గొన్నారు

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో... కాంగ్రెస్, సీపీఐ ల మధ్య సీట్ల అవగాహన విషయంలో సానుకూల వాతావరణం కల్పిస్తాను





రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

సిపిఐ నాయకులకు కాంగ్రెస్ నాయకులకు హామీ

**మంచిర్యాల, 20, జనవరి ( ప్రజా జ్యోతి ):** త్వరలో ఎన్నికలు జరగనున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోల్ బెల్ట్ ప్రాంతంలో కాంగ్రెస్, సీపీఐ ల మధ్య సీట్ల అవగాహన విషయంలో సానుకూల వాతావరణం కల్పిస్తానని సిపిఐ నాయకులకు కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. తాను ఈ విషయంపై మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో మాట్లాడుతానని తెలిపారు. ఖమ్మంలో ఉపముఖ్యమంత్రి భట్టితో ఎన్నికల సర్దుబాటు అంశం పై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ లు చర్చించారు. గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇరు పార్టీల మధ్య ఉన్న అవగాహన, స్నేహ సంబంధాలను ప్రజల ఆకాంక్ష మేరకు కొనసాగిద్దామని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని కోల్ బెల్ట్ ప్రాంతంలో అవగాహన విషయంలో ఉప ముఖ్యమంత్రి బట్టి సానుకూలంగా స్పందిస్తూ ఈ అంశాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తో మాట్లాడి ఒక అవగాహనతో ఇరు పార్టీలు కలిసి పని చేద్దామని సిపిఐ నాయకులకు వెల్లడించారు. ఈ విషయాలను సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మంగళవారం తెలిపారు.



## మంచిర్యాల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ.

**మందమర్రి, జనవరి 20(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం 2026 వార్షిక క్యాలెండర్‌ను మందమర్రి పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన రెడ్డి కుల బాంధవులకు,కృతజ్ఞతలు తెలిపారు.రెడ్డి సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, ఓసీలకు అమలవుతున్న ఈడబ్ల్యూఎస్ అంశంపై రెడ్డి బాంధవులంతా ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. అలాగే సంఘంలోని నిరుపేద సభ్యులకు చేయూత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ నరహరి శ్రీధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మద్దుల మనోహర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రాజబాబు రెడ్డి, వెంకట్ రెడ్డి, సలహాదారు పోతారెడ్డి సదాశివరెడ్డి, మందమర్రి జనరల్ సెక్రటరీ రాగిడి రాంరెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## క్షయ నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు.



**జన్నారం,జనవరి20(ప్రజాజ్యోతి):** క్షయ నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో సుధాకర్ నాయక్ అన్నారు. జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఉమాశ్రీ ,డాక్టర్ లక్ష్మి ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మంగళవారం రోజున రోటిగూడ మరియు చింతగూడ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోటి గూడ గ్రామంలో 40 మందికి ఎక్స్రేలు, 15 మందికి థెమెడ పరీక్షలు ,చింతగూడ గ్రామంలో 75 మందికి ఎక్స్రేలు, పదిమందికి థెమెడ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎస్ టి ఎస్ సురేష్, ఎక్స్ టెక్నీషియన్ అజయ్, హెల్త్ అసిస్టెంట్ లు కమలాకర్, రషీద్ ఖాన్ ఏఎన్ఎం లు రాజేశ్వరి, పద్మ , ఎం.ఎల్.హెచ్.పి లు సంధ్య, నవనీల గ్రామస్తులు పాల్గొన్నారు

## కలెక్టర్ కె.హరితకు పుష్పగుచ్ఛం అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపిన కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 20 ప్రజా జ్యోతి:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి కె. హరిత (ఐఏఎస్) ని మంగళవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారికి పుష్పగుచ్ఛం అందజేస్తూ, జిల్లా అభివృద్ధిలో సమర్థవంతమైన పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజల సంక్షేమం కోసం సమన్వయంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, నిస్సార్, అహ్మద్, బలరాం, గంధం శ్రీనివాస్, జావీద్, సాజిద్, తాజ్, శంకర్, రవి, సంజీవ్, సత్తన్న, ప్రభాకర్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# జిపి ట్రాక్టర్ ట్రాలీలో రోజుగా నిండి ఉన్న సామగ్రి

**ఆసిఫాబాద్, జనవరి 20 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రం సమస్యల వలయపు గుప్పిట్లో కొట్టుమిట్టాడుతుంది. పలు గ్రామాలకు రాకపోకలు అంతరాయం, వంతెనలు, అనేక మూలాల కారణాలు ప్రయాణం లో ఎదురవుతున్నాయని వాహనదారులు తెలిపారు. ఈ అనేక సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని మండలానికి చెందిన ప్రజలు వేడుకుంటున్నారు.వాంకిడి మండలం పిప్పర్ గొంది గ్రామపంచాయతీల పక్కన చెత్తాచెదారం పేరుకుపోవడంతో గ్రామపంచాయతీ అభివృద్ధి, పరిశుభ్రతకు అద్దం పడుతోంది. అనేక గ్రామాల్లో ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.నూతన సర్పంచ్?ల పదవి బాధ్యతలు ఇటీవలే చేపట్టడంతో శుభ్రపరిచర్య పనులు ఆగిపోతున్నాయని ఆరోపణలు గుప్పు మంటున్నారు.సిబ్బంది ఇతర పనుల్లో,నిధుల కొరత వల్ల చెత్త తొలగింపు పనులు నిలిచిపోతున్నాయని పంచాయతీ కార్యదర్శులు తెలుపుతున్నారు.

**డంపింగ్ యార్డులు ఉన్నప్పటికీ**

డంపింగ్ యార్డులు ఉన్నపటికీ గ్రామపంచాయతీ పక్కపొంటి పెంట, అనేక చెత్తాచెదారం ఉండటంతో మిగతా సామాన్యుల గ్రామస్థుల ఇళ్ల ముందు చెత్తాచెదారం, మురుగు కాల్వల పరిస్థితులు ఏంటో నసేది గమనార్హం గా మారింది.పలు గ్రామాల్లో మురుగు డ్రైనేజీ కాలువలు



చెత్తాచెదారం పూడుకుపోవడం వల్ల దుర్గంధాలు వ్యాపిస్తున్నాయని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు లేకపోలేదు.ఐనూతన సర్పంచ్ లు గెలుపు ధీమాలో వారు బిజీబిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. మీడియా పాత్రికేయులు పోతే అక్కడ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లా కుర్చీలు కాళీగా కనబడుతున్నాయి. కార్యదర్శి లను అడిగితే ఏమో తెలీదు ఉరేళ్ళరేమో అంటూ పొంతన లేని సమాధానాలే తరువాయి..ఇది సమస్యలు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు భావిస్తున్నారు. గ్రామసభలు రెండు నెలలకు ఒకసారి నిర్వహించి సమస్యలపై చర్చించాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నడపాలని సూచనలు చెయ్యాలని పలువురు కోరుతున్నారు.

# వృక్షశాస్త్ర అధ్యాపకుని నియమించండి...


**చింతలమానేపల్లి:జనవరి 20,(ప్రజాజ్యోతి):**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత నవంబర్ నుండి నేటి వరకు బోటనీ అధ్యాపకుడు లేక 84 మంది విద్యార్థులు,వృక్షశాస్త్ర చదువుకు దూరమైపోయారు. వచ్చే నెల రెండవ తేదీన ప్రాక్టికల్స్ ఉండగా దానికోసం కావలసిన ప్రిపరేషన్ లేదు. రికార్డ్స్ కూడా పూర్తి చేయలేదు. దీంతో విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదని, ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సభన్ కుమార్ మండల్ కు, తహసిల్దార్ కార్యాలయంలో నాయక్ తహసిల్దార్,భీమ్లా నాయక్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**‹ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**మంచిర్యాల, 20, జనవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్,





# చెన్నూర్ మున్సిపాలిటీలోని 6వార్డ్ గల పద్మనగర్లో బోర్ ను ప్రారంభించిన మంత్రి

**మంచిర్యాల, 20, జనవరి ( ప్రజా జ్యోతి ):** చెన్నూర్ మున్సిపాలిటీలోని 6వార్డ్ గల పద్మనగర్ లో ప్రజలు నీటి సమస్య గురించి కార్మిక, మైనింగ్ మంత్రి, చెన్నూర్ నియోజకవర్గం ఎం.ఎల్ ఎ గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ చెన్నూర్ తీసుకోని వెళ్లగా మంత్రి స్పందించి బోర్ను మంజూరు చేయించారని కాంగ్రెస్ నాయకులు వెంగళ ఉదయ్ కుమార్ తెలిపారు. మంత్రి చేతులతో ఈ బోర్ ను ప్రారంభించారు.ఈ విషయంలో వెంటనే స్పందించిన బోర్ వేయించి లో ప్రజలు నీటి సమస్య ను తీర్చి నందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అలాగే అవాడ ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

## నేడు మంచిర్యాల రాంనగర్ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో విశేష అభిషేక పూజ

**మంచిర్యాల, 20, జనవరి ( ప్రజా జ్యోతి ):** శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా బుధవారం మంచిర్యాల రాంనగర్ శ్రీ భక్త మార్కండేయ స్వామీ దేవాలయంలో ఆలయ అర్చకులు సందీప్ శర్మ ఆద్వర్యంలో స్వామీ వారికి విశేష అభిషేక పూజ కార్యక్రమం , తదనంతరం తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షులు బింగి పెద్ద టీకయ్య తెలిపారు . మధ్యాహ్నం..1 గంటకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా ఉంటుందని అందరూ ఆహ్వానితులే అని తెలిపారు .అన్న ప్రసాద కార్యక్రమానికి ఎవరైనా దన రూపేణ వస్తు రూపేణ సహాయ సహకారాలు అందించేవారు ఆలయ కమిటీ కి తెలుపాలని కోరారు .




# జర్నలిస్ట్ లు సామాజిక వైద్యులు.

**--ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుమార్.**

**లక్షెట్టిపేట, జనవరి 20(ప్రజాజ్యోతి) :** జర్నలిస్ట్ లు సామాజిక వైద్యులని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో "ప్రజాజ్యోతి " క్యాలెండర్ ను తోటి పాత్రికేయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా విలేకరులు ఎన్నో కష్టాలను అధిగమించి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తారని వివరించారు. భారత రాజ్యాంగం మీడియాకు ఎంతో గొప్ప స్థానాన్ని కల్పించిందన్నారు. మీడియా ద్వారా అనేక రకాల సేవలు ప్రజలకు నిత్యం అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ప్రజాజ్యోతి పత్రిక అంటేనే సంచలన కథనాలకు దిక్సూచిగా నిలుస్తోందన్నారు. ప్రజలను చైతన్యపరచడంలో మీడియా పాత్ర మరువలేనిదని వివరించారు. ప్రతి విలేకరి బాధ్యతతో విధులు నిర్వహించి సమాజానికి మేలు చేయాలని కోరారు. జర్నలిజంతో సమాజంలో మార్పులు జరిగాయని, జరుగుతాయని పలు ఉదాహరణలతో వివరించారు. ఈ క్యాలెండరు ఆవిష్కరణలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి



# నాల్గోవ స్తంభానికి న్యాయం జరిగేనా?

**మంచిర్యాలరూరల్ జనవరి20(ప్రజాజ్యోతి):** రాజ్యాంగంలో నాలుగో స్థంభంగా గుర్తింపు పొందిన జర్నలిజం నేడు తీవ్రమైన అవమానకర పరిస్థితులను ఎదుర్కొంటోంది.ముఖ్యంగా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల జారీ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి అనేక ప్రశ్నలకు తావిస్తోంది. సమావేశాలు, కమిటీల ఏర్పాటు, సమీక్షలుఇవన్నీ జరుగుతున్నప్పటికీ అక్రిడేషన్ కార్డుల జారీ మాత్రం ముందుకు కదలడం లేదు.ఈ వెనుకంజ వెనుక ఉన్న అసలు ఆంతర్యం ఏమిటన్నది ఇప్పటికీ ముసుగులోనే ఉంది.బి.ఆర్.ఎస్ ప్రభుత్వం హయాంలో జారీ అయిన అక్రిడేషన్ కార్డులనే పదేపదే రీన్యూవల్ చేస్తూ కాలం గడిపేయడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకుంటున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. కొత్తగా వృత్తిలోకి వచ్చిన జర్నలిస్టుల పరిస్థితి అయితే మరింత దయనీయంగా మారింది. అక్రిడేషన్ కార్డు లేకపోవడాన్ని కారణంగా చూపుతూ వారిని అధికారిక కార్యక్రమాల నుంచి దూరం పెట్టడం,సమాచారం అందించకపోవడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతాలుగా భావించాల్సిన అవసరం ఉంది.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే జర్నలిస్టులను కొంతమంది ఉన్నతాధికారులు "ఆధార్ కార్డు ఉందా?" అన్నట్టుగా "అక్రిడేషన్ కార్డు ఉందా?" అని ప్రశ్నించడం వారి అధికార గర్వానికి నిదర్శనంగా కనిపిస్తోంది.ఇది జర్నలిస్టుల స్థాయిని దిగజార్చడమే కాకుండా, స్వేచ్ఛా పత్రికా వ్యవస్థను చిన్నచూపు చూడడమే అవుతుంది.జర్నలిస్టు విలువ అతని అక్రిడేషన్ కార్డులో కాదు,జర్నలిస్ట్ (పెన్ను)లో,ప్రజల పట్ల అతనికి ఉన్న బాధ్యతలో ఉంటుంది అనే సత్యాన్ని అధికారులు విస్మరిస్తున్నారా అనే సందేహం కలుగుతోంది.ప్రతి పత్రిక ఆర్.ఎన్.ఐ (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియా) రిజిస్ట్రేషన్ ద్వారా చట్టబద్ధంగా నమోదు అవుతుందన్న విషయం అధికారులకు తెలియదా? లేక తెలిసే జర్నలిస్టులను అవమానించే ధోరణి అవలంబిస్తున్నారా? ఇది వారి విజ్ఞతకే వదిలేయాల్సిన అంశంగా మారింది. అక్రిడేషన్ కార్డు అనేది జర్నలిస్టు వృత్తి సాక్ష్యం కాదు, అది కేవలం ప్రభుత్వంతో అనుసంధానానికి ఉపయోగపడే ఒక పరిపాలనా పత్రం మాత్రమే.

## కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ పై హెచ్ఎంఎస్ యూనియన్ సమావేశం

చిత్రాల రూపాకల్పన సమాజం మేలుకేనా!

మంచిర్యాలరూరల్ జనవరి20(ప్రజాజ్యోతి)

సినిమా అనేది కేవలం వినోద సాధనం మాత్రమే కాదు. అది సమాజాన్ని ప్రతిబింబించే ఒక శక్తివంతమైన కళారూపం. కాలానుగుణంగా సినిమాల శైలి, కథనం,సాంకేతికత, విలువలు అన్నీ మారుతూ వచ్చాయి.పాతతరం రోజుల్లో వచ్చిన సినిమాలకు,నేటి రోజుల్లో వస్తున్న సినిమాలకు మధ్య ఉన్న తేడాలు స్పష్టంగా కనిపిస్తాయి.

**కథ మరియు భావోద్వేగాలు**

పాతతరం:మాయాబజార్, గుండమ్మ కథ, సాగర సంగమం వంటి సినిమాలు భావోద్వేగాలతో నిండిన కథలను చెప్పాయి. నేటి తరం: బాహుబలి, జెర్సీ, సీతారామం వంటి సినిమాలు ఆధునిక కథన శైలితో పాటు భావోద్వేగాలను మిళితం చేశాయి.

పాతతరం సినిమాల్లో కథే ప్రధాన బలం. కుటుంబ విలువలు, మానవ సంబంధాలు,త్యాగం,ప్రేమ, నైతికత వంటి అంశాలు కథకు ప్రాణంగా ఉండేవి. ప్రేక్షకుడు కథతో అనుసంధానమై,పాత్రలతో కలిసి నవ్వేవాడు,ఏడ్చేవాడు.నేటి సినిమాల్లో కథకన్నా కాన్సెప్ట్, ట్విస్టులు, వేగవంతమైన కథనం ముఖ్యమయ్యాయి.భావోద్వేగాలకు స్థానం ఉన్నప్పటికీ,అవి చాలాసార్లు సెకన్లలో ముగిసిపోయే సన్నివేశాలకే పరిమితం అవుతున్నాయి.

**పాత్రల నిర్మాణం**

పాతతరం:మిస్సమ్మ, దేవదాసు సినిమాల్లో ప్రతి పాత్రకూ సమాన ప్రాధాన్యం ఉండేది.

నేటి తరం: కేజీఎఫ్, పుష్ప వంటి సినిమాల్లో హీరో పాత్రను అత్యంత శక్తివంతంగా చూపించారు.పాత సినిమాల్లో పాత్రలు సహజంగా,నమ్మదగిన విధంగా ఉండేవి. హీరో, హీరోయిన్లతో పాటు సహాయక పాత్రలకు కూడా ప్రాముఖ్యత ఉండేది. ప్రతి పాత్రకు ఒక స్పష్టమైన లక్ష్యం,వ్యక్తిత్వం ఉండేది.నేటి సినిమాల్లో హీరో పాత్ర ఎక్కువగా అతిశయంగా చూపబడుతుంది. ఇతర పాత్రలు హీరోని ఎలివేట్ చేయడానికే పరిమితమవుతున్నాయనే విమర్శ కూడా ఉంది.

**డైలాగ్స్ మరియు భాష**

పాతతరం: పాతాళభైరవిలోని సాహిత్య పరమైన డైలాగ్స్ నేటికీ గుర్తుండిపోతాయి.

నేటి తరం:అర్జున్ రెడ్డి, డైలాగ్ కింగ్ శైలిలో చిన్న కానీ ప్రభావవంతమైన డైలాగ్స్ ట్రెండ్ అయ్యాయి.పాతతరం సినిమాల్లో డైలాగ్స్ సాహిత్య పరంగా బలంగా ఉండేవి.సరళమైన భాషలో లోతైన అర్థాన్ని చెప్పగలిగేవి.కొన్ని డైలాగ్స్ నేటికీ ప్రజల నోట వినిపిస్తుంటాయి.నేటి సినిమాల్లో డైలాగ్స్ చిన్నవిగా,స్టైలిష్‌గా ఉంటున్నాయి. సోషల్ మీడియా ట్రెండ్స్‌ను దృష్టిలో పెట్టుకుని రాసిన డైలాగ్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**సంగీతం మరియు నేపథ్య స్వరం**

పాతతరం: సీతారామ కళ్యాణం,శంకరాభరణం వంటి సినిమాల్లో పాటలు కథలో భాగంగా సాగాయి.

నేటి తరం: ఆర్ఆర్ఆర్, విక్రమ్ సినిమాల్లో నేపథ్య సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.పాత సినిమాల్లో పాటలు కథలో భాగంగా ఉండేవి. సాహిత్యం, సంగీతం కలిసి శాశ్వత ముద్ర వేసేవి. పాటలు లేకపోయినా సినిమా విలువ తగ్గేది కాదు.నేటి సినిమాల్లో బీజీఎమ్ ఎక్కువ ప్రాధాన్యం ఉంది.థియేటర్ అనుభూతిని పెంచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోంది.అయితే కొన్ని సినిమాల్లో పాటలు కేవలం మార్కెటింగ్ అవసరాల కోసం మాత్రమే ఉంటున్నాయనే అభిప్రాయం ఉంది.

**సాంకేతికత మరియు విజువల్స్**

పాతతరం సినిమాలు పరిమిత సాంకేతిక వనరులతో రూపొందినా,భావోద్వేగాల పరంగా చాలా గొప్పగా ఉండేవి. సెట్లు,కెమెరా పనితనం సాధారణంగానే ఉన్నా, కథ బలం వాటిని మించేది.నేటి సినిమాలు అత్యాధునిక సాంకేతికతతో రూపొందుతున్నాయి.వఫ్స్,సీజీ, డిజిటల్ కెమెరాలు సినిమాలను విజువల్‌గా అద్భుతంగా మారుస్తున్నాయి. అయితే కొన్ని సందర్భాల్లో విజువల్స్ కథను మించిపోతున్నాయి.

**-ప్రేక్షకుల అభిరుచులు**

పాత రోజుల్లో ప్రేక్షకులు ఓర్పుగా సినిమా చూసేవారు. నెమ్మదిగా సాగే కథనాన్నీ ఆస్వాదించేవారు.నేటి ప్రేక్షకులు వేగాన్ని కోరుకుంటున్నారు. బోర్ అనిపిస్తే వెంటనే విమర్శలు మొదలవుతున్నాయి.



## సామెల సర్పంచ్ సంతోష్ ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 20 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి వాంకిడి మండలం లోని సామెల గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ సంతోష్ ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక క్యాలెండర్?ను మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ క్యాలెండర్?ను ఆవిష్కరించి ప్రజా జ్యోతి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ మాట్లాడుతూ ప్రజా జ్యోతి పత్రిక ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో ప్రజా జ్యోతి పత్రిక చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలపై పత్రిక మరింత చురుకుగా పని చేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా జ్యోతి పత్రిక మద్దతు అందించాలని కోరారు. గ్రామంలో పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలుపై పత్రిక ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బైరగోని సతీష్ గౌడ్, ప్రజా జ్యోతి పాత్రికేయులు ఆర్. తిరుపతి, దుర్గం భీమ్రావు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపాలిటీలో కుక్కల బీభత్సం ఆగేనా.

**లక్షెట్టిపేట జనవరి 20(ప్రజాజ్యోతి) :** మున్సిపాలిటీలోని 14వ వార్డులో మంగళవారం ఉదయం కుక్కలు బీభత్సం సృష్టించాయి. వార్డులో నడుచుకుంటూ వెళుతున్న ఇద్దరు విద్యార్థులు, ఇద్దరు పెద్దవారిపై దాడిచేసి గాయపరిచాయి. దీంతో వారు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి కుక్కల బెడదను నివారించాలని కార్యాలయం ముందు నిరసన తెలిపారు. కుక్కకాటు వల్ల రేబిస్ ఇతర వ్యాధులు సోకుతాయానే భయందోళన ప్రజల్లో రోజు రోజుకు పెరుగుతుంది. కోతులు అయితే ఇండ్లల్లో చేరి సామాన్లను చిందరవందర చేస్తూ ప్రజలను ముఖ్యంగా మహిళల తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గతంలో ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. కుక్కలు, కోతులు, పందుల బెడద నుండి కాపాడాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల నుంచి, కోతుల నుండి ప్రజలను కాపాడాలని మున్సిపల్ అధికారులు త్వరగా స్పందించి ప్రజలు ఇబ్బందికి గురికి కాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని కేంద్రం తొలగించడం పట్ల నిరసన వ్యక్తం చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల, 20, జనవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లా లో కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని కేంద్రం తొలగించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చి వీబీ రామ్ జీ అనే పేరు పెట్టాలని బీజేపీ ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు. భీమారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మంత్రి నిరసన వ్యక్తం చేశారు . కేంద్ర ప్రభుత్వం కావాలనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తుందని మంత్రి ఆరోపించారు . నిరుపేద ప్రజలకు ఉపాధిని కల్పించాలని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పథకాన్ని రద్దు చేయొద్దని ఈ సందర్భంగా మంత్రి వివేక్



డిమాండ్ చేశారు . కేంద్ర ప్రభుత్వం కావాలంటే ఇంకో కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టాలి కానీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయొద్దన్నారు . ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# ట్రాఫిక్ రూల్స్ ని పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం...

వాంకిడి,జనవరి 20(ప్రజాజ్యోతి ) వాంకిడి జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా మంగళవారం స్థానిక ఆటో స్టాండ్ లో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులతో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి , డ్రైవర్లకు సూచనలు చేస్తూ, వారితో ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా ఎం వి ఐ మోహన్ మాట్లాడుతూ పరిమితిని మించి ప్రయాణికులకు ఆటో లో అనుమతించవద్దని, నేషనల్ హైవే పై ఆటోల ప్రయాణానికి విధించబడిన నిషేధాన్ని గుర్తించుకొని ఆటోలను నడపాలని, సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, సరియైన కండిషన్ లేని వాహనాలు నడపకూడదని , నిర్ధారిత స్థలంలోనే వాహనాలు పార్కు చేయాలని అయన సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో



ఏ ఎం వి ఐ లు రాజమల్లు, సంజయ్, రాజశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపన్ను రెండు సార్లు వసూలు చేసిన జిపి సిబ్బంది.

జన్నారం,జనవరి20(ప్రజాజ్యోతి): మండలంలోని జన్నారం గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ సిబ్బంది రెండుసార్లు ఇంటి పన్ను వసూలు చేశారని జన్నారం గ్రామ ప్రజలు మంగళవారం రోజు జరిగిన గ్రామసభలో సర్పంచ్ కళావతి నందు నాయక్ కు ఫిర్యాదు చేశారు.జన్నారం పంచాయతీ కార్యదర్శి శ్రీపాల్ ఇంటి పన్ను ఒకే సంవత్సరంలో రెండుసార్లు వసూలు చేశాడని,ఒక బిల్లులో 390 రూపాయలు ఉండగా, మరో బిల్లులో 1950 రూపాయలు ఉందని,ఇట్టి విషయంపై పంచాయతీ కార్యదర్శి శ్రీపాల్ ను అడగగా ,ఆ బిల్లులు నేను వసూలు చేయలేదని కారోబార్ బాపన్న తీసుకున్నాడని అన్నారు. గతంలో కూడా రెండు, మూడు సార్లు ఇలాగే జరిగిందని కావున కారోబార్ బాపన్నను ,పంచాయతీ కార్యదర్శిని తొలగించాలని జన్నారం గ్రామ ప్రజలు కోరారు.



# మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల, 20, జనవరి ( ప్రజా జ్యోతి ): జిల్లాలోని మైనారిటీ గురుకుల విద్యాసంస్థలలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం గురుకుల విద్య సంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనారిటీ గురుకుల విద్యా సంస్థలలో 5వ తరగతి నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం వరకు ప్రవేశాల కొరకు మైనారిటీ విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు ఆన్ లైన్ లో tgmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు పొందవచ్చని, వివరాల కొరకు కంట్రోల్ రూమ్ నం. 7331170790 లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు ఎండి. తాహేరుద్దీన్, అకాడమీ సమన్వయకర్త రిజ్వాన్, మంచిర్యాల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ మందపెల్లి సంధ్య, చెన్నూర్ పాఠశాల ప్రిన్సిపల్ గోపి, కళాశాల ప్రిన్సిపల్ సమ్మయ్య, బెల్లంపల్లి ప్రిన్సిపల్ నీలు తదితరులు పాల్గొన్నారు.



# పత్రికల కారణంగానే నిస్వాక్షితమైన సమాచారంతో సమాజము నిలబడుతున్నది

మంచిర్యాల, 20, జనవరి ( ప్రజా జ్యోతి ): పత్రికల కారణంగానే నిస్వాక్షితమైన సమాచారంతో సమాజము నిలబడుతు న్నదని, పత్రికల వల్లె సమాజం ముందుకు సాగుతున్నదని మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ కొనియాడారు . . " ప్రతి అక్షరం - ప్రజల కోసం " అంటూ " ప్రజా జ్యోతి " పత్రిక సమాజానికి ఉపయోగపడుతూ ముందుకు వెలుతున్న . " ప్రజాజ్యోతి" వార్తాపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్?ను మంచిర్యాల బిజెపి జిల్లా కార్యాలయం లో మంగళవారం మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ , పత్రిక మంచిర్యాల ఆర్సి ఇంచార్జి రిపోర్టర్ రాళ్ల బండి రాజన్న తో పాటు ఇతర పార్టీ నాయకులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు " ప్రజా జ్యోతి " పత్రిక లో రాజకీయ వార్తలతో పాటు సమాజానికి తద్వారా ప్రజలకు ఉపయోగపడే వార్తలను ప్రచురించడం శుభ పరిణామమని,వాస్తవాలు ప్రజలకు అందుతాయని అన్నారు . ప్రజలను చైతన్యం చేయడంలో " ప్రజా జ్యోతి " పత్రిక ప్రముఖ పాత్రగా ఉన్నాదని, ఇక ముందు కూడా ఈ పత్రిక ఇక ముందు కూడా ఉండాలని అన్నారు. సమాజం లో నాలుగవ స్తంభంగా పత్రికలకు విశిష్ట స్థానం ఉన్నదని, . పత్రికలో వచ్చే విజ్ఞానికి సంబంధించిన పలు విషయాలు విద్యార్థులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు .అయితే వార్తలను ప్రచురించే విషయంలో పత్రికలు నిష్పక్షపాతంగా ఉండాలని అపుడే పత్రికను ఆదరిస్తూ. అండగా ఉంటారని తెలిపారు . ప్రజల పట్ల బాధ్యతగా ప్రచురించి సేవలందిస్తున్నదుకు ఆయన అభినందనలు తెలిపారు .ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్, ప్రధాన కార్యదర్శులు వంగపల్లి వెంకటేశ్వరరావు, తోట మల్లికార్జున్, రంగా శ్రీశైలం, బూర్ల చిరంజీవి, బింగి సత్యనారాయణ, కమ్మల శ్రీనివాస్ ,మండల స్వాతి, తరుణ్, సింగ్ తదితరులు పాల్గొన్నారు .

# కార్పొరేటర్ టికెట్ కోసం ఆశావహుల ఎదురుచూపులు

మంచిర్యాల ప్రతినిధి జనవరి20(ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్?కు త్వరలో జరగనున్న ఎన్నికల్లో పాత మంచిర్యాల పరిధిలోని 14వ డివిజన్ కార్పొరేటర్ టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర పోటీ నెలకొంది. ఈటికెట్?ను ఆశిస్తూ పలువురు ప్రముఖ నాయకులు రంగంలో ఉన్నట్లు సమాచారం. టికెట్ ఆశావహులలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పెంట రజిత--రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొద్దాల శ్యామ్,2019లో 8వ వార్డులో పోటీ చేసి ఓటమి పాలైన బొల్లం భీమన్న,అలాగే కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ ఉన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎవరికీ బీ-ఫారం కేటాయిస్తుందన్న విషయంపై స్థానికంగా ప్రజల్లో చర్చలు,గుసగుసలు జోరుగా సాగుతున్నాయి. పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం ఎవరికి అనుకూలంగా ఉంటుందో చూడాల్సి ఉంది.

# ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్షిత జీవితం

- మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్
- "అరైవ్అలైవ్" కార్యక్రమం లో భాగంగా ఆటో,లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

**మంచిర్యాల, 20, జనవరి ( ప్రజా జ్యోతి ):** రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని మంచిర్యాల జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ. భాస్కర్ అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, వాహనదారులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడం అనే ముఖ్య ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్అలైవ్" కార్యక్రమం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఆటో,లారీ డ్రైవర్లు, వాహన యజమానులకు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ ఏ. భాస్కర్ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 150 మంది ప్రాణాలు కోల్పోయారని , ఈ ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని అన్నారు . ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం,అతివేగంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే లైసెన్సులు రద్దు చేయడంతో పాటు



కఠిన చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, మన కుటుంబాల భద్రతకు సంబంధించిన అంశమని తెలిపారు. ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రతను తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారు లేదా శాశ్వత వికలాంగులుగా మారిన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు,మానసిక వేదన మరియు కుటుంబంపై పడిన తీవ్ర ప్రభావాన్ని ప్రజలకు, వాహనదారులకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరూ మద్యం సేవించి వాహనం నడపకుండా,ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ తమ కుటుంబాలను, సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు,ఆర్టీఓ గోపీనాథ్,పోలీస్ అధికారులు,డాక్టర్లు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై



## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**జన్నారం,జనవరి20(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని రేండ్ల గూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు సుభాష్ రెడ్డి చిన్నాన్న రామచంద్రా రెడ్డి,తొమ్మిది గుడిసెల పల్లె సర్పంచ్ కుదిరే వెంకన్న తండ్రి కుదిరే రాయమల్లు,బాదంపెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నాయిని రాయమల్లు తల్లి బుచ్చవ్వ లు ఇటీవలే మరణించడంతో,మంగళవారం రోజున నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీఖాన్,మాణిక్యం, బంగారు తండా సర్పంచ్ భూక్యా నిర్మలా భాయ్,కవ్వాల్ సర్పంచ్ సక్రూ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ,మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, సుధాకర్ నాయక్, సత్తెన, షాకీర్, తదితరులు ఉన్నారు.

## ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జైపూర్: జనవరి 20 (ప్రజా జ్యోతి):** ప్రజా జ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ మండల అధ్యక్షులు బల్మూరి అరవిందరావు తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రజల ముందుకు నిస్పక్షపాతంగా తీసుకెళ్లడంలో ప్రజా జ్యోతి దినపత్రిక కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రజలకు అవసరమైన సమాచారం, ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను స్పష్టంగా ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రజా జ్యోతి మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.




## మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేయాలి

**జైపూర్: జనవరి 20 (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గులాబీ జెండాను ఎగరేయాలని కొటపల్లి మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బాపు నాయక్ పిలుపునిచ్చారు.



రాజకీయాల్లో హడావుడి మాటలు క్షణిక శబ్దాలే తప్ప, ప్రజల జీవితాల్లో శాశ్వతంగా మిగిలేది చేసిన పనులేనని ఆయన పేర్కొన్నారు.గత పదేళ్ల కాలంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పాలనలో ప్రచారాలకన్నా ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు కనిపించిందన్నారు. రైతుబంధు ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు, కళ్యాణలక్ష్మిషాదీముబారక్ పథకాలతో ఆడబిడ్డలకు భరోసా కల్పించామన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకంతో పేదలకు కార్పొరేట్ వైద్యం, గురుకులాల ద్వారా విద్యలో విప్లవం, పల్లె ప్రగతి కార్యక్రమాలతో గ్రామాల రూపురేఖలు మారాయని వివరించారు.ప్రస్తుత పాలనలో శబ్దం ఎక్కువగా, స్పష్టత తక్కువగా ఉందని విమర్శించారు. హడావుడి హామీలకు బదులు అభివృద్ధిని నమ్మే బీఆర్ఎస్ అభ్యర్థులను మునిసిపల్ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరారు.



## మందమర్రి ఏరియాను సందర్శించిన సి.హెచ్.వెంకటరమణ..

**మందమర్రి, జనవరి 20(ప్రజాజ్యోతి):** మందమర్రి రీసెర్చ్ & డెవలప్మెంట్ (కార్పొరేట్) అధికారి సి.హెచ్. వెంకటరమణ మంగళవారం మందమర్రి ఏరియాను సందర్శించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణతో కలిసి రీసెర్చ్ & డెవలప్మెంట్ అధికారి సి.హెచ్.వెంకటరమణ కే.కే.ఓ.సి గనిని సందర్శించి అధికారులకు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్. రాధాకృష్ణ, ఇతర అధికారులు కలిసి అధికారి సి.హెచ్.వెంకటరమణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సి హెచ్. వెంకటరమణ మాట్లాడుతూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేసినప్పుడే లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జీ.ఎల్.ప్రసాద్, డి జి ఎం పర్సనల్ సి.హెచ్. అశోక్. ఐ.ఈ.డి. డీజీఎం. కిరణ్ కుమార్, అకౌంట్స్ డి.జి.ఎం ఆర్ వి.ఎస్ ఆర్. కె.ప్రసాద్, ఏరియా సర్వే ఆఫీసర్ డీజీఎం దేశాయి, పర్యావరణ అధికారి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం

**'అరైవ్ అలైవ్'తో వినూత్న ప్రచారం**

**గాలిపటాలు ఎగురవేసిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 20 ,( ప్రజాజ్యోతి ):** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రతిపాదించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం మంగళవారం నిర్మల్ జిల్లా ఐ డి ఓ సి ప్రాంగణం లో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై 'అరైవ్ అలైవ్' నినాదాలు రాసిన గాలిపటాలను ఎగురవేసి ప్రజలకు వినూత్నంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ ఏకైక మార్గమని స్పష్టం చేశారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించడంతో పాటు, రోడ్డుపై ప్రయాణించే ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని మంత్రి సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ చేపడుతున్న ఈ అవగాహన ఉద్యమం ప్రజల్లో మంచి మార్పు తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు సాంకేతికతతో పాటు అవగాహన కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

**జైపూర్: జనవరి 20 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా జ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లడంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజల గొంతుకగా నిలుస్తూ, సమాజ హితానికి సంబంధించిన అంశాలను నిష్పక్షపాతంగా ప్రజలకు చేరవేస్తోందని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ప్రజా జ్యోతి దినపత్రిక మరింత అభివృద్ధి చెంది ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరుణాకర్, సాయిబాబా, సుభాష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఎరుగని పయనం.. ప్రజాసేవలో మంత్రి జూపల్లి వినూత్న మార్కు!



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 20 ,( ప్రజాజ్యోతి )** రాజకీయాల్లో కొందరి శైలి ప్రత్యేకంగా ఉంటుంది.. మరికొందరి వేగం విలక్షణంగా ఉంటుంది. కానీ, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.ఈ రెండింటినీ మేళవించి తనదైన వినూత్న రీతిని ఆవిష్కరించారు. పాలనలో ఎప్పుడూ వినూత్న రీతిని అనుసరిస్తూ, తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకునే మంత్రి జూపల్లి కృష్ణారావు అలుపెరగని బాటసారిలా సాగించిన సుదీర్ఘ పర్యటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కేవలం 48 గంటల కాల వ్యవధిలో సుమారు వెయ్యి కిలోమీటర్ల మేర సాగిన ఈ పయనం, క్షేత్రస్థాయిలో ఆయన పనితీరుకు ఉన్న నిబద్ధతను, 'మంత్రి మార్కు' వేగాన్ని మరోసారి చాటిచెప్పింది. ఆదివారం మధ్యాహ్నం భాగ్యనగరం నుంచి ప్రారంభమైన ఈ ప్రస్థానం, అడవి బిడ్డల ఆరాధ్య దైవం మేడారం సమ్మక్క-సారలమ్మ గడప వరకు సాగింది. అక్కడ జరిగిన మంత్రివర్గ సమావేశంలో చురుగ్గా పాల్గొన్న ఆయన, సోమవారం వేకువజామునే వనదేవతల ఆశీస్సులు పొంది, అటు నుంచి అటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పయనించారు. ఒక సుడిగాలిలా సాగిన ఈ పర్యటనలో భాగంగా మంచిర్యాల జిల్లా చెన్నూరుకు చేరుకున్న ఆయన.మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా, సర్పంచుల పరిచయ కార్యక్రమంతో పాటు రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ వారిలో నూతనోత్సాహాన్ని నింపారు. అక్కడి నుంచి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ కాగజ్ నగర్, వాంకిడి, ఆసిఫాబాద్ ప్రాంతాల మీదుగా సాగిన ఆయన ప్రయాణం రికార్డు స్థాయి వేగంతో కొనసాగింది. వరుస అభివృద్ధి పనులు, శంకుస్థాపనలతో జిల్లా యంత్రాంగాన్ని ఉరుకులు పెట్టించిన ఆయన, అదే జోరులో అటు నుంచి అటే ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ చేరుకుని నాగోబా దేవాలయంలో పూజలు ముగించుకుని, రాత్రి 11 గంటల సమయంలో నిర్మల్ ఉత్సవాల వేదికపైకి చేరుకున్నారు. అర్ధరాత్రి వేళ కూడా ప్రజాసమక్షంలో ఉత్సాహంగా గడిపిన ఆయన, అర్ధరాత్రి ఒంటి గంటకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ (ఐడీఓసీ) రాష్ట్ర కార్యాలయంలో బస చేశారు. ఇలా తెలంగాణ రాష్ట్రంలో ఐడీఓసీ (సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం) రాష్ట్ర కార్యాలయంలో రెండు సార్లు బస చేసి రికార్డు సృష్టించారు మంత్రి జూపల్లి. కేవలం 48 గంటల కాలం.. ఉమ్మడి ఖమ్మం జిల్లా మినహా ఉత్తర తెలంగాణలో వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణం.. మధ్యలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 4 జిల్లాలను ఒకే రోజు చుట్టివచ్చి .వెరసి ఒక 'మారథాన్' పర్యటనతో ఆయన రాజకీయ క్షేత్రంలో రికార్డు సృష్టించారు. విశ్రాంతిని సైతం విస్మరించి, ప్రజల కోసం పరుగు తీయడమే తన నైజమని ఈ సుడిగాలి పర్యటన ద్వారా ఆయన మరోసారి నిరూపించారు. మంగళవారం ఉదయం రోడ్డు భద్రతా ఉత్సవాల్లో భాగంగా అరైవ్ అలైవ్" పేరిట నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకీ షర్మిళ, ఇతర అధికారులతో కలిసి పాల్గొని పతంగులను ఎగురవేశారు. అనంతరం 9 గంటలకే మళ్లీ రోడ్డెక్కి మధ్యాహ్నం 12 గంటల కల్లా రాజధానికి చేరుకున్నారు. ఒకే రోజులో ఉమ్మడి ఆదిలాబాద్‌లోని నాలుగు జిల్లాలను సందర్శించి, అధికారిక బాధ్యతలను నెరవేరుస్తూనే పార్టీ పటిష్టతకు కృషి చేయడం ఆయన 'కార్యదక్షతసకు నిదర్శనం. ఈ 48 గంటల పర్యటన జూపల్లి అకుంఠిత దీక్షకు, ప్రజా సేవ పట్ల ఉన్న మక్కువకు ఒక సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది ఆసిఫాబాద్ వరకే కార్యక్రమాలను ముగించుకుని హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం కావాల్సి ఉండగా.. ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ నాగోబా దర్శనం, అనంతరం అర్ధరాత్రి నిర్మల్ ఉత్సవాల్లో పాల్గొని, రాత్రి ఒంటి గంట తర్వాత ఐడీఓసీ

## కలెక్టర్ కె. హరితను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 20 ప్రజా జ్యోతి:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కె. హరిత (ఐఏఎస్) ని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి సుగుణక్క పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీ జిల్లాగా గుర్తింపు పొందిన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేసి సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చూడాలని కోరారు. ముఖ్యంగా ఆదివాసీల జీవనోపాధి, విద్య, వైద్య సదుపాయాలు, రహదారులు, తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో నాయకులు గుండ శ్యామ్, కిషన్ గౌడ్, సుధాకర్, ఇందిర, సుజియత్, మహ్మద్, బాలాజీ పాల్గొన్నారు.

## మంచిర్యాలలో ఈనెల 23న మినీ జాబ్ మేళ

**మంచిర్యాల, 20, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా నిరుద్యోగ యువత కోసం ఈనెల 23న మంచిర్యాల జిల్లా కేంద్రంలో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఏ రవికృష్ణ మంగళవారం తెలిపారు. ఈ నెల 23న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మోడల్ కెరియర్ సెంటర్, గౌట్ ఐటిఐ, క్యాంపస్, ఆపోజిట్ హైటెక్ సిటీ కాలనీ ఈ మినీ జాబ్ మేళాను నిర్వహించబడుతుందని తెలిపారు. కావున ఆసక్తిగల అభ్యర్థులు జాబ్ మేళాలో భాగస్వాములై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి కోరారు. వివరాలకు మొబైల్ నంబర్లు 7093075333, 8333059029 అలాగే 9120368501 లలో సంప్రదించాలన్నారు.

# ద్విచక్ర వాహనచోదకులు తప్పక హెల్మెట్ ధరించాలి

**మైనర్పిల్ల లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదు**

**ఆటో ఓనర్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తా**

**రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి**



**ఖానాపూర్ జనవరి 20( ప్రజా జ్యోతి )** ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే ప్రధాన లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించి ప్రమాదల భారీ నుండి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, వాళ్ల కి అవగాహన లేకపోవడంతో అతివేగంగా వెళ్లి వారికే కాకుండా ఇతర వాహనదారులకు ప్రమాదాలు అయి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఖానాపూర్ సిహెచ్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆటో యూనియన్ డ్రైవర్లకు, ఇతర వెహికిల్ యూనియన్ డ్రైవర్లకు, అవగాహన సభ ఏర్పాటు చేయాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం ఒక వ్యక్తినే కాదు, ఒక కుటుంబం మొత్తపు జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని కలిసి ఆటో డ్రైవర్లు పలు విజ్ఞప్తులు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఆటో డ్రైవర్ల లైసెన్స్, ఇన్సూరెన్స్ పై ఉన్న ఫీజును తగ్గించేందుకు ఆర్టీఏ అధికారులతో మాట్లాడుతానన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణ సీఐ అజయ్, ఎస్ఐ రాహుల్ గైక్వాడ్, మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులపాలిట కొంగుబంగారం అక్కకొండ

**ఈనెల 28నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం.**

**30న స్వామి వారి కళ్యాణోత్సవం.**


**ఫిబ్రవరి 1న స్వామి వారి రథోత్సవం.**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 20 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా లోని కడెం మండలం దట్టమైన అడవి ప్రాంతం పవిత్ర గోదావరి తీరంలో వెలసిన అక్క కొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తుల పాలిట కొంగుబంగారమై నిలుస్తుంది. కొండ గుహల్లో స్వయంభుగా వెలసిన స్వామి విశ్వసించిన వారికి విశ్వసించినంతగా ధర్మంగా నడిచే వారికి ధర్మరక్షకుడిగా అక్క కొండయ్య ఆదుకుంటాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇక్కడ స్వామిని నమ్ముకున్న భక్తులకు సర్వ రక్షకుడిగా స్వామి అర్చారూపం అభయహస్తం అందిస్తూ దర్శనమిస్తుంది. ఈ క్షేత్రం వేల సంవత్సరాల క్రితం నుండి భక్తుల కోరికలను తీరుస్తూ ఉంటుందని భక్తులు విశ్వసిస్తూ ఉంటారు. అక్కకొండ లక్ష్మీ నరసింహ స్వామికి పూర్వకాలం నుండి ఒద్దిపర్తి వంశం వారు వంశపారంపర్య అర్చకులుగా వారి సేవలను అందిస్తుంటారు. గతంలో ఒద్దిపర్తి వరదాచార్యులు , ఒద్దిపర్తి సీతారామాచార్యులు ఇద్దరు అన్నదమ్ములు స్వామివారికి నిత్య ఆరాధనలు చేస్తుండేవారు. ఇప్పుడు వారి కుమారులైన ఒద్దిపర్తి వెంకటరమణా చార్యులు, ఒద్దిపర్తి వంశీకృష్ణమాచార్యులు స్వామివారికి ప్రతినిత్యం ఆరాధనలు ,విశేష ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఒద్దిపర్తి వెంకటరమణా చార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడ 28నుంచి స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుపుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మణ్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులంతా బ్రహ్మోత్సవ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని ఆయన అన్నారు. బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజూ విశేష కార్యక్రమాలు నిర్వహించబడుతాయని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ తో పాటు ఆంధ్రప్రదేశ్ , మహారాష్ట్ర తమిళనాడు నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి వారి మొక్కలు తీర్చుకుంటారని తెలిపారు. భీష్మ ఏకాదశితో ప్రారంభమయ్యే ఈ బ్రహ్మోత్సవాలు రెండవ రోజైన ద్వాదశిన స్వామి వారి కళ్యాణోత్సవం ,ఐదవ రోజైన మాఘ పౌర్ణమి రాత్రి స్వామి వారి రథోత్సవం వైభవంగా జరుగుతుందని రమణాచార్యులు సూచించారు. ఈ సంవత్సరం కూడ బ్రహ్మోత్సవాలకు అధిక వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమీటీ సభ్యులు చక్కటి ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన తెలియచేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి సమీక్షలో సి పి ఓ జీవరత్నం

**ఖానాపూర్ జనవరి 20( ప్రజా జ్యోతి ) :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ లబ్దిదారులు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్మల్ జిల్లా సిపిఓ ఖానాపూర్ మండల ప్రత్యేక అధికారి జీవరత్నం అన్నారు మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల సమీక్ష సమావేశం ఎంపీడీవో రమాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు ఎంపీ ఓ,సి హెచ్ రత్నాకర్ రావు గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఖయ్యూం అలీలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ బలహీన లబ్ధిదారుల నిర్మాణాలు ఏ విధంగా జరుగుతున్నాయో పంచాయతీల వారీగా అడిగి తెలుసుకున్నారు లబ్ధిదారులకు నిర్మాణంలో రామ్ మెటీరియల్ గాని మేస్త్రీల సమస్యలుంటే పరిష్కారానికి మండల స్థాయి అధికారుల సహాయ సహకారాలు తీసుకోవాలని సిపిఓ జీవరతమన్నారు మొదటి మొదటి దశలో నిర్మాణాలు పూర్తిచేసుకుని ఇప్పటికే గృహప్రవేశాలు చేయాల్సి ఉండగా ఆలస్యం జరగడం పట్ల పంచాయతీ సెక్రటరీల ద్వారా లబ్ధిదారులస్థితి గతులను తెలుసుకున్నారు పూర్తయిన ఇండ్లకు బిల్లులు చెల్లించేందుకు చర్యలు చేపడతామన్నారు.






## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 20 ,( ప్రజాజ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం కమిషనరు, మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలలో తగు ఏర్పాట్లను చేయాలన్నారు. ఆర్వో, నోడల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ల శిక్షణ గురించి చర్చించారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి తదితర బృందాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ విసి అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీల వారిగా పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమగు మౌళిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎంత మంది సిబ్బంది అవసరం అవుతారో అంచనా వేసుకొని, తదనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాలన్నారు. బ్యాలెట్ పేపర్ల అవసరాలను బట్టి వాటిని ముద్రించేందుకు ఏజెన్సీలు గుర్తించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఈవో భోజన్న, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన లక్కంపూర్ సర్పంచ్

**నేరడిగొండ జనవరి 20( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలం లక్కంపూర్ గ్రామ పంచాయతీలో మంగళవారం ఉపాధి హామీ పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు సర్పంచ్ షెడ్మకి సుజాత-గంగాధర్ మరియు ఉప సర్పంచ్ రెంగె పూజ-సిద్దేశ్వర్. ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సుజాత అన్నారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ..ఈ పతకం గ్రామీణ ప్రాంతాలో నిరుపేదలకు, రైతు కూలీలకు జీవనోపాధి మరియు ఆర్థిక భద్రతను పెంచుతుందని అన్నారు . రైతులు తమ పొలాలకు రోడ్డులను వేయడం వంటి పనులకు ఈ పతకం సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్,టిపి కరీమ్, ఫీల్డ్ అసిస్టెంట్ లత, మరియు గ్రామస్తులు ఉన్నారు.



# రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనల కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి




జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 20 ,( ప్రజాజ్యోతి ): మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ నెలలో మసీదుల దగ్గర నిరంతరం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మసీదుల దగ్గర ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో అవసరమైన చోట రోడ్లకు మరమ్మత్తులు చేయాలని, పార్కింగ్ సమస్యలు ఏర్పడకుండా చూడాలన్నారు. మసీదులలో ఎప్పుడూ త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులు త్వరితగతిన స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వాటి వివరాలు తెలిపేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. రంజాన్ పండుగనాడు అన్ని ఈద్గాలలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాలలో త్రాగునీరు, షామియానాలు, ఇతర ఏర్పాట్లను చేయాలన్నారు. పిచ్చి మొక్కలు, పొదలు తొలగించి, ఈద్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని మతాల పండుగలను సహోదర భావంతో జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మైనారిటీ అధికారి మోహన్ సింగ్, ఆర్డీవో రత్నకళ్యాణి, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక



నిర్మల్, జనవరి 20 (ప్రజా జ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేపీ నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని శ్రీ నితిన్ నబీన్ జాతీయ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్,సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపె విలాస్, తో పాటు పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయండి

నిర్మల్, జనవరి 20 ( ప్రజా జ్యోతి ) : నిర్మల్ జిల్లా మామడ మండల కేంద్రంలో శుక్రవారం రోజు జరగబోయే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ అన్నారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ ఈ నెల 23 తేదీన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బి ఆర్ అంబేద్కర్ అని ఆయన నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జిల్లా లోని అన్ని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నాయకులు బహుజన సంఘాల సభ్యులు నాయకులు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవుళ్ల మధుకర్, ప్రధాన కార్యదర్శి కప్పకంటి సురేష్, మామడ గ్రామ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు ఎలుగు నరేందర్, అధ్యక్షుడు చిలుక సుధాకర్ , సృజన్, తదిర సంఘ నాయకులు పాల్గొన్నారు



# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి... ఏం.పి.డి.ఓ. రమాకాంత్

ఖానాపూర్ జనవరి 20 (ప్రజా జ్యోతి ): విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు మానసిక పరిపక్వతకు దోహదం చేస్తాయని, గెలుపు ఓటములతో పనిలేకుండా ప్రయత్నించాలని ఖానాపూర్ మండల అభివృద్ధి అధికారి, సి.ఎం.కప్ చైర్మన్ రమాకాంత్ అన్నారు. 4 గ్రామ పంచాయతీల క్లస్టర్ సి.ఎం.కప్ క్రీడాకారుల ఎంపిక పోటీలు మస్కాపూర్ లో మంగళవారం సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. సుర్జాపూర్,మేడంపెల్లి, మస్కాపూర్,ఎక్బాల్పూర్ గ్రామపంచాయతీల క్రీడాకారులతో కబడ్డీ, ఖోఖో,వాలీబాల్ ఆటల్లో పోటీలు నిర్వహించారు. సభలో వక్తలు మాట్లాడుతూ మానసిక దృఢత్వం, ఆరోగ్యం కోసం ఆటలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడాకప్ కన్వీనర్, ఎం.ఇ.ఓ సంధ్యారాణి, సర్పంచులు దోనికేని లక్ష్మి దయానంద్, బక్కశెట్టి వెంకట్రాములు, పార్శపు రోహిత శ్రీనివాస్, గుగ్లవత్ రాజేందర్, ఉపసర్పంచ్ దోనికేని వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్, మునీందర్, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ఇమ్రాన్, అలేఖ్య, అనిత,ఉపాధ్యాయులు నరేందర్ రావు, తొంటి శంకర్, కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, పంచాయతీ కార్యదర్శులు కల్పన,మల్లేష్, సురేందర్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు



# అట్టహాసంగా ప్రారంభమైన పోలీస్ టైగర్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్

నిర్మల్, జనవరి 20 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో పోలీసు సిబ్బందిలోని పని ఒత్తిడిని తగ్గించి,శారీరకంగా, మానసికంగా ఉత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీ పేరుతో క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో నిర్మల్ సబ్ డివిజన్, భైంసా సబ్ డివిజన్, ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌కు చెందిన మూడు పోలీస్ జట్లు పాల్గొన్నాయి.ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యంగా ఉండటంతో పాటు, పరస్పర సమన్వయం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. విధి నిర్వహణతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ టోర్నమెంట్ రెండు రోజుల పాటు కొనసాగనుండగా, ఫైనల్ మ్యాచ్ రేపు జరగనుంది. విజేతలకు నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా , నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ,మూడు జట్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్, జనవరి 20 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్మల్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సమష్టిగా కృషి చేసి నిర్మల్ మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగరేసేవిధంగా సమాయత్తం కలవాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ సుపరిపాలనను, విప్లవాత్మక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ప్రభారి బస్వ లక్ష్మీ నర్సయ్య, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, జిల్లా మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, నిర్మల్ మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపె విలాస్, కో కన్వీనర్ సీనియర్ నాయకులు మేడిసెమ్మ రాజు, డా మల్లికార్జున్ రెడ్డి, అయ్యన్న గారి రాజేందర్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్, అరవింద్ తో పాటు బీజేపీ జిల్లా,పట్టణ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యంపై పల్స్ యాప్ ద్వారా పర్యవేక్షణ

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**



**ఉట్నూర్,జనవరి 20, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని లోని సమగ్ర గిరిజన అభివృ ద్ధి సంస్థ – ఉట్నూర్ పరిధిలో గల 4 జిల్లాలు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీ మ్ ఆసిఫాబాద్ లలోని గిరిజ న ఆశ్రమ పాఠశాలలు, సంక్షే మ వసతి గృహాలలో విద్య అ భ్యసిస్తున్న విద్యార్థుల ఆరో గ్యంపై ఐ టి డి ఎ పల్స్ ఆప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించ డం జరుగుతుందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలను పొందు ప రిచే విధంగా యాప్ రూపొం దించడం జరిగిందని, ఈ యా ప్ ద్వారా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, వసతి గృహాల సంక్షేమాధికారులు, ఎ ఎన్ ఎం లు ప్రతిరోజు ఉదయం అల్పా హారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజ నం సంబంధిత వివరాలతో వి ద్యార్థుల ఫోటోలు అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలి పారు. ఇప్పటివరకు ఈ యాప్ ఉపయోగించి ఫోటోలు అప్ లోడ్ చేయడం జరుగుతుంద ని, ఈ యాప్ ద్వారా విద్యార్థు లకు భోజనంలో అందిస్తున్న ఆ హారం వివరాలు నిత్యం పర్య వేక్షించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా విద్యార్థు ల ఆరోగ్యం వివరాలు తెలుసు కోవడం, అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ఈ యాప్ లో న మోదు చేసిన సమస్యలను ఎ ప్పటికప్పుడు ఇక్కడే పరిష్క రించడం జరుగుతుందని తెలి పారు. ఆహారం నాణ్యత, పరి శుభ్రతను నిర్ధారించడానికి ఫో టోలను అప్ లోడ్ చేసిన త ర్వాత రోజు ప్రాజెక్టు అధికారి కార్యాలయం నుండి స్వయం గా పర్యవేక్షించడం జరుగుతుం దని, వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో అమ లు చేసేందుకు చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు.



ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లోబిజెపి సత్తా చాటాలి :

**నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్**

**ఖానాపూర్ జనవరి 20( ప్రజా జ్యోతి):** త్వరలో జరగనున్న ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని అందుకు కార్యకర్తలు కార్యోనుము కులై ఉండాలని నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు మంగళ వారం స్థానిక పట్టణంలోని పద్మశాలి సంఘభవనంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డా. పుల్లారావు హాజరై, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పై స్థానిక నాయకులకు దశ దిశ నిర్దేశం చఅభ్యర్థుల గెలుపు కు కృషి చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ఆకుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా రవీందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాబా ఆలయాన్ని సందర్శించిన టిఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్

**ఖానాపూర్ జనవరి 20 (ప్రజా జ్యోతి ):** శ్రీ సాయిబాబా 29వ వార్షికోత్సవ జాతర మహోత్సవం పురస్కరించుకొని ఖానాపూర్ పట్టణంలోని శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ ఆలయాన్ని ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ సందర్శించి శ్రీ సాయిబాబా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా ఆలయ పండితులు స్వామివారి వేదఆశీర్వచనాలు అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు, అనంతరం జాన్సన్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని శ్రీ సాయిబాబా స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గౌరీకర్ రాజు సంధ రాకేష్ తోట సుమిత్ రాజీవ్ ఉపసర్పంచ్ కా రింగుల సుమన్ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా సి ఎం సహాయనిధి చెక్కు అందజేసిన బద్దం పోతారెడ్డి



**నేరడిగొండ జనవరి 20 (ప్రజా జ్యోతి)::** నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆదేశాల అనుసారం గుడిహత్నూర్ మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన లబ్దిదారులు అల్లూరి పార్వతి కి రూ.60000/- ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్దిదారునికి అందించిన నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,యువ నాయకులు యండి సద్దాం అందించారు.ం

# చదువుల తల్లి చెంత వసంత పంచమి వేడుకలు

**బాసరలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**బారికేడింగ్, బందోబస్తు, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి**

**భక్తుల భద్రతకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పటిష్ట బందోబస్తు**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**

**నిర్మల్, జనవరి 20 ( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా బాసర మండలంలో ఉన్న జ్ఞాన సరస్వతి ఆలయంలో జనవరి 23న జరగనున్న వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా బారికేడింగ్, ప్రత్యేక క్యూలైన్ వ్యవస్థ, భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు విధులు పకడ్బందీగా అమలు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించి, రూట్ మ్యాపింగ్ చేసి వాహనాలను దారి మళ్లించే విధంగా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓతో మాట్లాడిన జిల్లా ఎస్పీ, క్యూ లైన్ల నిర్వహణ, లడ్డు కౌంటర్ల వద్ద రద్దీ నియంత్రణ,వంటి అంశాలపై చర్చించారు.వసంత పంచమి సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, శాంతి భద్రతల పరిరక్షణకు తగిన బలగాలతో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.



# ఆదివాసీల ఆరాధ్య దైవం జై జంగు జై లింగు దీక్ష విరమణ

**నేరడిగొండ జనవరి 20 (ప్రజా జ్యోతి):** ఈరోజు నేరడిగొండ మండలం లోని యపాల్ గూడ గ్రామంలో జై జంగు జై లింగు జై పెర్సపెన్ దీక్ష విరమణ చేయడం జరిగింది. ఆదివాసీల ఆరాధ్య దైవం జై జంగు జై లింగు 41 రోజులపాటు దిక్ష చేపట్టి నియమనిష్టలతో ఉపవాసాలు ఉండి ఒక్కపూట మాత్రమే భోజనం చేసి జై జంగు జై లింగు దేవతలకు నియమనిష్టాలతో పూజలు చేస్తారు. తమ కుల ఆరాధ్య దైవన్ని ఎంతో నియమంగా పాటిస్తారు. ఈరోజుకి దీక్ష ముగియడంతో యాపలగూడ గ్రామంలో దీక్షని విరమణ చేశారు. ఇందులో గ్రామ పెద్దలు బండాడి భీమ్రావు,పటేల్ శ్రీడం భీమ్రావు, మండాడి కృష్ణ సర్పంచ్, పెందూరు రమేష్, ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు చిన్నలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.